**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘం వారి నిర్ణయము కొరకు ది.30-10-2019న బుధవారం సాయంత్రం గం.04.30 ని.లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు**

1/49- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల ఈ క్రింద తెలిపిన 11 అన్నా క్యాంటీన్ లను ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారి ఆదేశముల ప్రకారము ది.07-08-2019న స్వాధీనము చేసుకొనుట జరిగినది.

| Sl. No. | Canteen Name | Which Place |
|---|---|---|
| 1 | 2 | 3 |
| 1 | H.B.Colony Anna Canteen | Bhavani Puram, Vijayawada-12. |
| 2 | R.T.C.Work Shop Road Anna Canteen | Vidyadhara Puram, Vijayawada. |
| 3 | Gandhiji Mahila Kalasala Anna Canteen | Opp.Gandhi Park, One Town |
| 4 | Gulabi Thota Anna Canteen | Durga Puram, Beside Alluri Seetharama Raju Bridge, Vijayawada. |
| 5 | Dharna Chowk Anna Canteen | Near Alankar Theatre, Vijayawada-3. |
| 6 | Singh Nagar Anna Canteen | Opp. American Hospital, Ajith Singh Nagar, Vijayawada. |
| 7 | Ayodhya Nagar Anna Canteen | Beside Raghavendra Theatre, Vijayawada. |
| 8 | Saibaba Temple Road Anna Canteen | Near Saibaba Temple, Krishnalanka Highway, Vijayawada-13 |
| 9 | A.P.S.R.M.C.High School Anna Canteen | Krishnalanka, Vijayawada-13. |
| 10 | Ranigari Thota Anna Canteen | Near e-seva, Ranigari Thota, Vijayawada-13. |
| 11 | Patamata Anna Canteen | Near Patamata Raithu Bagar, Vijayawada. |

పైన తెలిపిన 11 అన్నా క్యాంటీన్ లలో రెండు షిఫ్టులలో 22 మందిని వాచ్ మెన్ లుగా నియమించవలసియున్నది.

ది.07-08-2019వ తేదిన పై పట్టికలో తెలియజేయబడిన 11 అన్నా క్యాంటీన్ లను స్వాధీనము చేసుకున్న తదుపరి సదరు క్యాంటీనులకు వాచ్ మెన్ లను నియమించవలసి యున్నది. అక్షయ పాత్ర ఫౌండేషన్ వారు వాచ్ మెన్ లకు నెలకు రూ.10,000/-లు మరియు అదనముగా GSTతో కలిపి గతములో చెల్లించియున్నారు. అక్షయ పాత్ర ఫౌండేషన్ వారు చెల్లించిన జీతభత్యములు పరిగణనలోనికి తీసుకొని 22 మందికి జీతభత్యములు చెల్లించవలసియున్నది. గతములో అక్షయ పాత్ర ఫౌండేషన్ వారు చెల్లించిన ప్రకారము, ఈ క్రింది తెలిపిన విధముగా

a) ది.07-08-2019 నుండి 3 నెలల కాలమునకు వాచ్ మెన్ లను M/s. Sri Chandra Security Services, Tenali వారి ద్వారా 22 మంది వాచ్ మెన్ లను నియమించుటకు

b) 22 మంది వాచ్ మెన్ లకు నెలకు ఒక్కొక్కరికి రూ.10,000/-లు మరియు అదనముగా GSTతో కలిపి మూడు నెలలకు గాను జీతభత్యములుగా రూ.6,60,000/-లు మరియు GST @18% రూ.1,18,800/-లు వెరశి రూ.7,78,800/-లను చెల్లించు విషయమై నిర్ణయము కొరకు,

పైన తెలిపిన విషయములపై, నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.N4-132091/2019)

2/50- విజయవాడ నగరపాలక సంస్థ నందు పని చేయుచున్న అధికారులు వారి యొక్క రోజు వారి విధులను నిర్వహించుటకు అవసరమైన వాహనములు నగరపాలక సంస్థ స్వంత వాహనములు లేని కారణముగా అద్దె ప్రాతిపదికన సమకూర్చుచున్నాము. ప్రస్తుతము ఒక్కొక్క వాహనమునకు రూ.25,000.00 లు మెమో నెం.10783-C/321/DCM-II/2010 అఫ్ ఫైనాన్సు డిపార్టుమెంటు, తేది.13-06-2012 ప్రకారము చెల్లించుట జరుగుచున్నది.

గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఫైనాన్సు డిపార్టుమెంటు వారిచే జారీ చేయబడిన G.O.MS.No.87, తేది:01-06-2017 నందు వివిధ శాఖాధిపతులు, కలెక్టర్లు, సెకట్రరి టు గవర్నమెంటు లా ఎన్ఫోర్స్మెంట్ మరియు ఇతర అర్హత కలిగిన అధికారులకు ప్రభుత్వము వాహనములు సరఫరా చేయనట్లయితే వారికి అద్దె వాహనములు కేటాయించుటకు ఉత్తర్వులు జారీ చేసియున్నారు మరియు మొత్తము అధికారులను 3 కేటగిరిలుగా విభజించి వాహనముల యొక్క అద్దె ఛార్జీలను ది.01.06.2017 నుంచి పెంచియున్నారు.

| వ. సం. | నిర్ణయించబడిన వాహనము విలువ | సిఫార్సు చేసిన అద్దె చార్జీలు | అర్హత కలిగిన ఉద్యోగుల కేటగిరి |
|---|---|---|---|
| 1 | రూ.15.00 లక్షల పై విలువ కలిగిన వాహనము | రూ.60,000 నెల ఒక్కొంటికి(మరియు 2,500 కిలోమీటర్లు దాటినట్లయితే కిలోమీటర్ ఒక్కొంటికి రూ.15/-). | అందరు సెకట్రరీలు, సెకట్రరీలు కంటే పై తరగతి వాళ్ళు , హెడ్ అఫ్ ది డిపార్టుమెంట్లు, జిల్లా జడ్జిలు మరియు కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సూపరింటెండెంట్ అఫ్ పోలీస్. |
| 2 | రూ.10.00 లక్షల నుండి రూ.15.00 లక్షలు విలువ కలిగిన వాహనము | రూ.45,000 నెల ఒక్కొంటికి(మరియు 2,500 కిలోమీటర్లు దాటినట్లయితే కిలోమీటర్ ఒక్కొంటికి రూ.12/-). | మిడిల్ లెవల్ ఆఫీసర్స్ జాయింట్ డైరెక్టర్స్, పై బడిన ఎగువ తరగతి అధికారులు మరియు సెక్రటేరియట్ ఆఫీసర్స్, డిప్యూటీ సెక్రటరిలు, ఆర్.డి.ఓ/డి.ఎస్.పి లు |
| 3 | రూ.10.00 లక్షల కంటే తక్కువ విలువ కలిగిన వాహనము | రూ.35,000 నెల ఒక్కొంటికి (మరియు 2,500 కిలోమీటర్లు దాటినట్లయితే కిలోమీటర్ ఒక్కొంటికి రూ.10/-). | యం.ఆర్.ఓ స్థాయి అధికారులు మరియు డిప్యూటీ డైరెక్టర్స్. |

ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ నందు గల అధికారులకు సమకూర్చుచున్న వాహనముల యొక్క అద్దెలను G.O.Ms.No.87, తేది:01-06-2017 ప్రకారముగా వారి యొక్క స్థాయిని బట్టి అద్దె చెల్లించుటకు ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచడమైనది.

(ఆర్.సి.వి1 – 127558/17)

3/51- విజయవాడ నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ సెక్షన్ నందు రోజు వారి కాంట్రాక్టు పద్ధతి 56 మంది కాంట్రాక్టు క్లీనర్లు శానిటేషన్ వాహనాలపై అనగా బిగ్ టిప్పర్లు, స్మాల్ టిప్పర్లు మరియు డంపర్ ప్లసర్లు మొదలగు వాహనములపై S.C.R నెం. 650, ది.19-02-2019 ప్రకారముగా పని చేయుచున్నారు. వారి యొక్క కాలపరిమితి ది.30.09.2019 నాటికి ముగియుచున్నది. కావున, ఈ 56 మంది కాంట్రాక్టు క్లీనర్ల యొక్క సేవలను మరొక్క 04 నెలలు అనగా ది:01.12.2019 నుండి ది:31.03.2020 కాలం పాటు వినియోగించుకొనుటకు అంచనాలు ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | 01.12.2019 నుండి 31.03.2020 వరకు | నిర్ణయించబడిన వేతనం రూ. | అంచనా మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | క్లీనర్లు (56) | 56X 04నెలలు = 224 పని నెలలు | 12,000/- ఒక నెలకు | 26,88,000.00 |
| | | | | 26,88,000.00 |
| Add ఇయస్ఐ @ 3.25 % | | | | 87,360.00 |
| Add ప్రోవిడెంటుఫండ్ @ 13.00% | | | | 3,49,440.00 |
| కాంట్రాక్టు కమిషన్ @ 5% | | | | 1,34,400.00 |
| **మొత్తము** | | | | **32,59,200.00** |
| **లేక మొత్తము** | | | | **32,60,000.00** |

కావున, పైన పేర్కొనబడిన 56 నెం. క్లీనర్లు 4 నెలలు పాటు వీరి సేవలు వినియోగించుటకు, G.O.Rt.No.30, ది.18-01-2019 నందు కనీస వేతనము రూ.12,000/-లుగా ఉన్నందున క్లీనర్లు మరియు అన్ స్కిల్డ్ వర్కర్లకు కూడా రూ.12,000/-లు చెల్లించుటకు అనుమతిని కోరుతూ, పైన పేర్కొన్న అంచనా వ్యయం రూ.32.60 లక్షలు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ఆమోదం కోరుచూ మరియు టెండర్లు పిలుచుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి. వి2-131867/19)

4/52- విజయవాడ నగరము నందలి ఇంద్రకీలాద్రిపై గల కనకదుర్గమ్మ వారి పండుగ అనగా "**దసరా ఉత్సవములు**" ది.29-09-2019 నుండి ది.8-10-2019 వరకు నిర్వహించబడును. సదరు దసరా ఉత్సవములు ప్రతి సంవత్సరము ఘనముగా నిర్వహించబడుచున్నవి.

రాష్ట్రము నలుమూలల నుండి భక్తులు కనకదుర్గ అమ్మవారి దర్శనం నిమిత్తము ఈ 10 రోజులు విచ్చేయుదురు. కావున "**దసరా ఉత్సవములు** "ముందు రోజు నుండి పండుగ అయిన తదుపరి 2 రోజులు అనగా ది.28-09-2019 నుండి ది.10-10-2019 వరకు ఇంద్రకీలాద్రి కొండ చుట్టూ, మరియు పుష్కర ఘాట్ లు, బస్ స్టాండ్ మరియు రైల్వే స్టేషన్ నుండి ఇంద్రకీలాద్రి కొండకు వెళ్ళు మార్గములో విజయవాడ నగరపాలక సంస్థచే శానిటేషన్ పనులు 24 గంటలు అనగా మూడు షిఫ్టులలో పారిశుద్ధ్య కార్యక్రమములు నిర్వహించవలసియున్నది.

ప్రతి నిత్యం జరుగు పారిశుద్ధ్య పనులకు ఎటువంటి అంతరాయం కలుగకుండా 915 మంది కాంట్రాక్టు వర్కర్లను ఈ- ప్రొక్యూర్ మెంట్ ద్వారా షార్టు టెండర్లు పిలిచి, కాంట్రాక్టర్ నకు పనిని కేటాయించబడును. కనీస వేతనం రూ.400/-లు ఒక రోజుకు చెల్లించు రేటుపై, 915 మంది శానిటేషన్ వర్కర్లకు గాను (915X13 రోజులుX400) = 47,58,000 కాంట్రాక్టర్ కమీషన్ 5% తో రూ.2,37,900/-లు తో కలిపి రూ.49,96,000/-లు అగు అంచనా

విలువను మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుచూ ముందస్తుగా తీసుకున్న చర్యలను ఆమోదించవలసినదిగా కోరుచున్న ఆఫీసు వారి సూచన ఆమోదించవలసినదిగా కోరటమైనది మరియు సదరు ఖర్చును "శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం" వారి నుండి రీయింబర్స్ చేయుటకు కమీషనర్ గారికి అనుమతించవలసినదిగా కోరటమైనది.

(Rc.F1-132402/2019)

5/53- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన IGMS కాంప్లెక్స్ ప్రక్కన గల డ్వాక్రా బజారులో D1 & D2 రెండు షాపులకు టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించగా ధరఖాస్తుదారుడైన శ్రీ యం.శ్రీనివాసరావు గారు ది.19-01-2015న టెండరు-కం-బహిరంగ వేలము నందు పాల్గొని ఒక్కొక్క షాపునకు EMD Rs.37,500/-లు చెల్లించి బహిరంగ వేలము నందు D1 షాపునకు గుడ్ విల్ Rs.8,78,000/-లు మరియు D2 షాపునకు గుడ్ విల్ Rs.8,15,000/-లు ఆఫర్ చేసి highest bidder గా గుర్తించిన తదుపరి స్థాయీ సంఘము తీర్మానము నెం.302, తేది.13-03-2015 ద్వారా ధరఖాస్తుదారుడు బ్యాలన్సు గుడ్ విల్ చెల్లించవలసినదిగా ది.18-03-2015న నోటీసు జారీచేసినను చెల్లించియుండలేదు. తాను అనారోగ్యము వలన హాస్పిటల్ లో జాయిన్ అవ్వడము వలన బ్యాలన్సు గుడ్ విల్, ఇతరములు చెల్లించలేక పోయినట్లును, తాను చెల్లించిన EMD రెండు షాపులకు Rs.75,000/-లు తిరిగి ఇప్పించవలసినదిగా ధరఖాస్తుదారుడైన శ్రీ యం.శ్రీనివాసరావు కోరియున్నారు.

ధరఖాస్తుదారుడు చెల్లించవలసిన బ్యాలన్సు గుడ్ విల్ చెల్లించనందున తదుపరి టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించి, టెండరులో highest bidder లకు షాపులను కేటాయించటమైనది. సదరు టెండరు నందు మొదట నిర్వహించిన దాని కంటే D1 షాపునకు రూ.43,000/-లు తక్కువ గాను (8,78,000 – 7,35,000) మరియు D2 షాపునకు గాను రూ.45,000/-లు (8,15,000 – 8,60,000) ఎక్కువ మరియు పేపర్ ప్రకటన నిమిత్తము ఖర్చులు అయినవి. టెండరు రూల్స్ ప్రకారము highest bidder గా ప్రకటించిన టెండరుదారుడు పాట దక్కించుకొనకపోతే EMD forefiet చేయవలసియున్నది.

ఇదే విషయముపై శ్రీ యం.శ్రీనివాస రావు గారు దాఖలు చేసిన ధరఖాస్తులపై, ఆఫీసు వారు ధరఖాస్తుదారుడు D1 & D2 షాపుల నిమిత్తము చెల్లించిన EMD రెండు షాపులకు Rs.75,000/-లు తిరిగి చెల్లించుటకు అవకాశము లేదని ధరఖాస్తుదారునకు ది.16-11-2015, 24-07-2018 మరియు 30-07-2019న ఎండార్సుమెంట్ ద్వారా తెలియచేయటమైనది. అయినను శ్రీ యం.శ్రీనివాసరావు గారు అనేక సార్లు EMD ఇవ్వవలసినదిగా అర్జీలు దాఖలు చేయుచున్నారు.

కావున, IGMS కాంప్లెక్స్ ప్రక్కన గల డ్వాక్రా బజారులో D1 & D2 రెండు షాపులకు చెల్లించిన EMD Rs.75,000/-లు ధరఖాస్తుదారుడైన శ్రీ యం.శ్రీనివాసరావుకు తిరిగి చెల్లించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందించిన ఆఫీసు సూచన చదవటమైనది. (N5-102723/2015)

6/54- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో H.B కాలనీ, భవానీపురములోని శ్రీ కోనేరు శ్రీధర్ కళ్యాణమండపమునకు లీజుదారుడు అయిన శ్రీ యాంపాటి శ్రీనివాసరావు గారికి ది.15-03-2016 నుండి ది.14-03-2019 వరకు మూడు సంవత్సరముల కాలమునకు గౌరవ హైకోర్టు వారి W.P.No.40267/2015, dt.11-12-2015 ఉత్తర్వుల ప్రకారము లీజును స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.36/474, dt.19-03-2016 ప్రకారము లీజును పొడిగించడమైనది.

శ్రీ కోనేరు శ్రీధర్ కళ్యాణమండపమునకు లీజుదారుడు అయిన శ్రీ యాంపాటి శ్రీనివాసరావు గారి లీజు ది.14-03-2019వ సంవత్సరముతో ముగిసినదని మరలా మూడు సంవత్సరములు అనగా ది.15-03-2019 నుండి ది.14-03-2022 వరకు ప్రస్తుత సంవత్సరము లీజు అద్దె రూ.7,98,762/-లపై 33.1/3 శాతము పెంచి అనగా రూ.2,66,227/-లను కలిపి రూ.10,64,989/- మరియు అమలులో ఉన్న GST (18%) రూ.1,91,698/-లు కలిపి మొత్తము రూ.12,56,687/-లు సంవత్సరానికి చెల్లించు పద్ధతిపై లీజును పొడిగించవలసినదిగా కోరుతూ తన అర్జీని ఆఫీసు వారికి సమర్పించినారు.

H.B కాలనీ, భవానీపురములోని శ్రీ కోనేరు శ్రీధర్ కళ్యాణమండపము, లీజుదారుడు అయిన శ్రీ యాంపాటి శ్రీనివాసరావునకు లీజును ది.15-03-2015 నుండి లీజుకు ఇవ్వడమైనది. ఇప్పటికి శ్రీ యాంపాటి శ్రీనివాసరావునకు లీజుకాలము నాలుగు సంవత్సరములు పూర్తి అయినది.

లీజుదారుడు శ్రీ యాంపాటి శ్రీనివాసరావు తన లీజుకాలము మూడు సంవత్సరములు అనగా ది.15-03-2016 నుండి ది.14-03-2019 వరకు లీజు అద్దె మరియు GST ఛార్జీలు పూర్తిగా చెల్లించినారు.

H.B కాలనీ, భవానీపురములోని శ్రీ కోనేరు శ్రీధర్ కళ్యాణమండపము, లీజుదారుడు అయిన శ్రీ యాంపాటి శ్రీనివాసరావునకు మరలా మూడు సంవత్సరములు అనగా ది.15-03-2019 నుండి ది.14-03-2022 వరకు ప్రస్తుత సంవత్సరము లీజు అద్దె రూ.7,98,762/-లపై 33.1/3 శాతము పెంచి అనగా రూ.2,66,227/-లను కలిపి రూ.10,64,989/- మరియు అమలులో ఉన్న GST (18%) రూ.1,91,698/-లు కలిపి మొత్తము రూ.12,56,687/-లు సంవత్సరానికి చెల్లించు పద్ధతిపై మరియొక 3 సంవత్సరములు లీజును పొడిగించు విషయమై తగు నిర్ణయము కొరకు, స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-108585/2014)

7/55- విజయవాడ నగరపాలక సంస్థ నందలి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుచున్న విద్యార్థినీ విద్యార్థులకు 2019 సంవత్సరమునకు అధిక శాతము ఉత్తీర్ణత పెంచుటకుగాను అదనపు తరగతులను నిర్వహించి వారికి అల్పాహారము అందజేయవలసినదిగా డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ సర్క్యులర్ నెం.3292/2015/J3, ది:03-12-2018న తెలియజేసినారు.

సదరు, సర్క్యులర్ ననుసరించి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుచున్న విద్యార్థినీ విద్యార్థులకు అల్పాహారము ఇచ్చు నిమిత్తము ఒక్కొక్క విద్యార్థికి రూ.27/-ల చొప్పున 2,135 మంది విద్యార్థులకు అధికారుల అనుమతితో అల్పాహారము అందచేసినాము. అందుకుగాను అయిన వ్యయము రూ.44,84,592/-లు (2037X80రోజులుX27/-=43,99,920/-లు మరియు 98X32రోజులుX27/-=84,672/-లు మొత్తము= రూ.44,84,592/-లు). సదరు విద్యార్థులకు ఇచ్చు అల్పాహారము నిమిత్తము ప్రధానోపాధ్యాయుల పేరున రూ.18,00,000/-లు అడ్వాన్సుగా తీసుకొనబడినది.

కావున, 2019 సంవత్సరము పదవ తరగతి చదువుచున్న విద్యార్థినీ విద్యార్థులకు అల్పాహారము ఇచ్చినందుకు గాను అయిన మొత్తము ఖర్చు రూ.44,84,592-/లు అందుకు అడ్వాన్సుగా తీసుకొన్నది రూ.18,00,000/-లు మినహాయించగా మిగిలిన ఖర్చు రూ.26,84,592/-లను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారికి చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.K2-104745/12)

8/56- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-09-2019 నుండి ది.15-09-2019 వరకు, ది.16-09-2019 నుండి ది.30-09-2019 వరకు మరియు ది.01-10-2019 నుండి ది.15-10-2019వ తేదీతో ముగియు కాలములకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.

[Rc.E.O.A. No.1/96 (B2)]

9/57- ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమునకు సంబంధించి నూతనముగా నియామకము అయిన సుమారు 400 మంది వార్డు సెక్రటరీలకు గాను, ట్రైనింగ్ కార్యక్రమమును డా.బి.ఆర్.అంబేద్కర్ భవన్, అరండల్ పేట, విజయవాడ నందు ఏర్పాటు చేయడమైనది. యిందు నిమిత్తము ప్రతి రోజు సుమారు 400 మంది వార్డు సెక్రటరీలకు, అధికారులకు, శానిటేషన్ సిబ్బంది మరియు రిసోర్స్ పర్సన్స్ అందరు కలిపి సుమారుగా 500 మందికి ఉదయము అల్పాహారము, మధ్యాహ్నము భోజనము, ఉదయము, సాయంత్రము టీ, స్నాక్స్, రాత్రి డిన్నర్ మరియు త్రాగునీరులను ఏర్పాటు చేయుటకుగాను టెండర్లు పిలుచుటకుగాను చర్యలు తీసుకొనబడుచున్నవి. ప్రస్తుతము, అత్యవసరము దృష్ట్యా ఈ క్రింద తెలిపిన కోటేషన్లు తీసుకొని వాటి వివరములు ఈ దిగువ పట్టికలో తెలియజేయడమైనది.

| వ. సెం. | సంస్థ పేరు | టిఫిన్ | లంచ్ | డిన్నర్ | టీ, స్నాక్స్ (2 సార్లు) | Total Rate quoted per person Rs. |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | | | | | 3 |
| 1 | విజయమేరీ మాత ఎంటర్ ప్రైజేస్, D.No.42-8-14, లూనా సెంటర్, విజయవాడ-15. | 30 | 70 | 70 | 40 | 210/- |
| 2 | మేరీ మాత ఇండస్ట్రీస్, సింగ్ నగర్, విజయవాడ. | 32 | 80 | 80 | 50 | 242/- |
| 3 | ధనలక్ష్మి ఏజెన్సీస్, గాంధీ నగర్, విజయవాడ-3. | 38 | 85 | 85 | 47 | 255/- |

పై పట్టికలో తెలియజేయబడిన ప్రకారము, ముగ్గురు కోటేషన్లలో విజయ మేరిమాతా ఎంటర్ ప్రైజస్, విజయవాడ వారు ఒక వ్యక్తికి ఒక రోజుకు రూ.210/-ల చొప్పున తక్కువ రేటుకి కోట్ చేసినారు.

కావున, టెండర్లు పిలుచుటకుగాను రెండు వారములు అవసరమైనందున సుమారు 15 రోజులపాటు సుమారు 500 మందికి ఒక వ్యక్తికి ఒక రోజుకు రూ.210/-ల చొప్పున సుమారుగా రూ.15,75,000/-లు వ్యయము అగును. సదరు వ్యయముపై ప్రభుత్వము వారి నుండి ఎటువంటి ఉత్తర్వులు రానందున, అగు ఖర్చు మొత్తము నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ మరియు 500 మందికి ఒక వ్యక్తికి ఒక రోజుకు రూ.210/-ల చొప్పున తక్కువ కోట్ చేసిన విజయ మేరిమాతా ఎంటర్ ప్రైజస్, విజయవాడ వారి కోటేషన్ ను ఆమోదించుటకు మరియు అత్యవసరము దృష్ట్యా పై తీసుకొనిన నిర్ణయమును ratify చేయవలసినదిగా కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N2-134863/2019)

10/58- Read the Office note for according permission for renewal of the lease period of the shops / platforms in the following complexes owned by Vijayawada Municipal Corporation which are below 25 years of maximum lease period and to be renewed on completion of 3 years of the existing lease period on enhancement of 33 1/3% + GST @ 18%, in terms of the instructions issued by the Government letter Roc.No.1148/2015/J1, dt. 11-02-2015 as mentioned in the statement annexed.

| S. No. | Asset Code Nos. | Complex No. & Name of the Complex | Total No.of Shops to be renewed | No. of Spells |
|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** |
| 1 | 020578 | Ajith Singh Nagar M.K.Baig Shopping Complex | 1 | 1 |
| 2 | 020590 | Durga Puram Market Shopping Complex | 8 | 1 |
| 3 | 020592 | Sanyasi Raju Street Complex | 1 | 1 |
| 4 | 020593 | Garimella Satyanarayana Shopping Complex-I | 2 | 1 |
| 5 | 020594 | Garimella Satyanarayana Shopping Complex -II | 3 | 1 |
| 6 | 020595 | Sri Krishnadevaraya Shopping Complex | 22 | 1 |
| 7 | 020588 | Dr.NTR Parking-cum-Commercial Complex | 12 | 1 |
| 8 | 020561 | Mahanthi Market Complex | 10 | 1 |
| 9 | 020602 | Vambay Colony Shopping Complex | 5 | 1 |
| | | **మొత్తము:** | **64** | |

(N3-114043/2018 – E.No.533366)

11/59- Read the Office note for according permission for renewal of the lease period of the shops / platforms in the following complexes owned by Vijayawada Municipal Corporation which are below 25 years of maximum lease period and to be renewed on completion of 3 years of the existing lease period on enhancement of 33 1/3% + GST @ 18%, in terms of the instructions issued by the Government letter Roc.No.1148/2015/J1, Dt.11-02-2015 as mentioned in the statement annexed.

| S. No. | Asset Code Nos. | Complex No. & Name of the Complex | Total No.of Shops to be renewed | No.of Spells |
|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** |
| 1 | 19178 | Ghantasala Venkateswara Rao Commercial Complex | 1 | 1 |
| 2 | 16000 | Bhavani Puram MC Shopping Complex | 2 | 1 |
| 3 | 19823 | Kaleswara Rao MC General Market Shopping Complex | 51 | 2 |
| 4 | 020583 | Lal Bahadur Sastry MC Wholesale Cloth Market (Vastralatha) | 2 | 1 |
| 5 | 020559 | Kakaraparthy Bhavannarayana Commercial Complex | 23 | 1 |
| 6 | 020557 | Wholesale Flower Market | 76 | 1 |
| | | **Total:** | **155** | |

(N1-117303/2018 – E.No.165434)

12/60- Read the Office note for according permission for renewal of the lease period of the shops / platforms in the following complexes owned by Vijayawada Municipal Corporation which are below 25 years of maximum lease period and to be renewed on completion of 3 years of the existing lease period on enhancement of 33 1/3% + GST @ 18%, in terms of the instructions issued by the Government letter Roc.No.1148/2015/J1, Dt.11-02-2015 as mentioned in the statement annexed.

| S. No. | Asset Code Nos. | Name of the Complex | Total No.of Shops to be renewed | No.of Spells |
|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** |
| 1 | 020566 | Brahmananda Reddy Shopping Complex | 4 | 1 |
| 2 | 020567 | Darsi Peta Vegetable Market, Patamata Lanka | 11 | 1 |
| 3 | 020604 | Indiragandhi Municipal Corporation Stadium Complex | 12 | 1 |
| 4 | 020571 | Near IGMC DWCUA Shop | 1 | 1 |
| 5 | 020576 | Darsi Pet Fish Market | 46 | 1 |
| 6 | 020577 | Ranigari Thota Complex | 1 | 1 |
| | | **Total:** | **75** | |

(N5-159379/2016 – E.No.165434)

13/61- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు సంబంధించి నూతనముగా నియామకము అయిన సుమారు 400 మంది వార్డు సెక్రటరీలకు గాను, ట్రైనింగ్ కార్యక్రమమును డా.బి.ఆర్.అంబేద్కర్ భవన్, అరండల్ పేట, విజయవాడ నందు ఏర్పాటు చేయడమైనది. యిందు నిమిత్తము ప్రతి రోజు సుమారు 400 మంది వార్డు సెక్రటరీలకు, అధికారులకు, శానిటేషన్ సిబ్బంది మరియు రిసోర్స్ పర్సన్స్ అందరు కలిపి సుమారుగా 500 మందికి ఉదయము అల్పాహారము, మధ్యాహ్నము భోజనము, ఉదయము, సాయంత్రము టీ, స్నాక్స్, రాత్రి డిన్నర్ మరియు త్రాగు నీరులను ఏర్పాటు చేయుటకుగాను మరియు టెండర్లు పిలుచుటకుగాను ఈ క్రింది వారితో కమిటీ ఏర్పాటు చేయడమైనది.

<u>కమిటీ మెంబర్స్:</u>

1) సూపరింటెండింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్)

2) ఎగ్జామినర్ అఫ్ అకౌంట్స్

3) ఎస్టేట్ ఆఫీసరు

పై విషయమై షార్టు టెండర్లను ఆహ్వానించగా యిద్దరు టెండరుదారులు పాల్గొనియున్నారు. కమిటీ మెంబర్ల సమక్షములో టెండర్లను తెరవగా బహిరంగ వేలము నిర్వహించి, ఆ వివరములు ఈ దిగువ పట్టికలో తెలియజేయడమైనది.

| వ. సెం. | వివరములు | మేరిమాతా ఇండస్ట్రీస్, విజయవాడ. | | విజయ మేరిమాతా **ఎంటర్ ప్రైజస్**, విజయవాడ. | |
|---|---|---|---|---|---|
| | | టెండరు-కం-బహిరంగ వేలము నందు రేటు ఒకరికి రూ.లలో | సీల్డ్ టెండరు నందు రేటు ఒకరికి రూ.లలో | టెండరు-కం-బహిరంగ వేలము నందు రేటు ఒకరికి రూ.లలో | సీల్డ్ టెండరు నందు రేటు ఒకరికి రూ.లలో |
| 1 | 2 | 3 | 4 | | |
| 1 | ఉదయము టిఫిన్ | 40/- | 38/- | 35/- | 30/- |
| 2 | ఉదయము, సాయంత్రము టీ మరియు స్నాక్స్ | 60/- | 44/- | 44/- | 40/- |
| 3 | మధ్యాహ్నము భోజనము | 85/- | 75/- | 70/- | 70/- |
| 4 | రాత్రి డిన్నర్ | 85/- | 75/- | 70/- | 70/- |
| మొత్తము: | | 270/- | 232/- | 219/- | **210/-** |

పై పట్టికలో తెలియజేయబడిన ప్రకారము, ఇద్దరు టెండరుదారులలో విజయ మేరిమాతా ఎంటర్ ప్రైజస్ వారు సీల్డ్ టెండరు నందు ఒక వ్యక్తికి ఒక రోజుకు రూ.210/-ల చొప్పున తక్కువ రేటుకి కోట్ చేసినారు.

కావున, 45 రోజులపాటు సుమారు 500 మందికి ఒక వ్యక్తికి ఒక రోజుకు రూ.210/-ల చొప్పున సుమారుగా రూ.47,25,000/-లు వ్యయము అగును. సదరు వ్యయముపై ప్రభుత్వము వారి నుండి ఎటువంటి ఉత్తర్వులు రానందున, అగు ఖర్చు మొత్తము నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ మరియు 500 మందికి ఒక వ్యక్తికి ఒక రోజుకు రూ.210/-ల చొప్పున తక్కువ కోట్ చేసిన విజయ మేరిమాతా ఎంటర్ ప్రైజస్ వారి టెండరును ఆమోదించు విషయముపై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N2-135721/2019)

14/62- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ ప్రజలకు అందించుచున్న సేవలపై ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించు నిమిత్తము ప్రధాన కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయటమైనది. అందు సోషల్ మీడియా అయినటువంటి వాట్స్ అప్, టెలిగ్రాం, ఫేస్ బుక్ మొదలైన మార్గాల ద్వారా అందిన ఫిర్యాదులను ఆయా శాఖల సిబ్బందికి చేరవేయటం, పరిష్కార స్థితిని సమీక్షిస్తూ పరిష్కరించబడిన వాటిని తిరిగి ఫిర్యాదుదారులకు సమాచారమును అందచేయుటకు 8 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లను కమీషనరు గారి ఆదేశాలనుసారము 2 షిఫ్టులలో తాత్కాలికముగా నియమించటమైనది.

కమాండ్ కంట్రోల్ యొక్క సమర్ధవంతమైన పని తీరు మరియు సేవలను బలోపేతం చేయడానికి కొంతమంది సాంకేతిక సిబ్బంది అవసరమైనందున సదరు తగు చర్యలు తీసుకోవలసినదిగా కమీషనరు గారు ఆదేశించటమైనది.

అందుపై ఈ క్రింద చూపబడిన సిబ్బంది ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No.151 ఫైనాన్సు (HR-1 - Plg & Policy) విభాగం ది.08-08-2016 వారికి చెల్లించాల్సిన జీతాలు వివరముల పట్టిక ఈ క్రింద విధముగా స్థాయీ సంఘం వారి పరిశీలనార్ధము సమర్పించటమైనది.

1. **అవసరమైన సిబ్బంది:**

1) టీమ్ లీడ్ : 2 సంఖ్యలు
2) టెక్నికల్ ఆపరేటర్లు : 2 సంఖ్యలు
3) నెట్ వర్క్ ఇంజనీర్ : 1 సంఖ్య

---------------

5 సంఖ్యలు

---------------

2. **ఒక సంవత్సరమునకు చెల్లించవలసిన జీతముల మొత్తము:**

| Sl. No. | Resource Description | No. of Resources | Payable per person per month in Rs. | Payable per person per annum in Rs. | Reference |
|---|---|---|---|---|---|
| 1 | టెక్నికల్ ఆపరేటర్లు | 2 | 17,500 | 4,20,000 | G.O.Ms.No.151 Finance (HR-1 – Plg.&Policy) Department, dt.08-08-2016. |
| 2 | నెట్ వర్క్ ఇంజనీర్ | 1 | 25,000 | 3,00,000 | ప్రస్తుతము వ్యవహారికములో ఉన్న మార్కెట్ ధర |
| 3 | టీమ్ లీడర్స్ | 2 | 25,000 | 6,00,000 | పై విధముగా |
| మొత్తము = | | | | 13,20,000 | |
| ESI (3.25%), M/s. Sierra Software Systems & Solutions + ఏజెన్సీ ఛార్జెస్ (5%), GST (18%), రూ.4,88,159/-లు | | | | | |
| మొత్తము = | | | | 17,93,820/- | |

కావున కమాండ్ కంట్రోల్ సెంటర్ యొక్క సమర్ధవంతమైన పని తీరు మరియు సేవలను బలోపేతం చేయడానికి పై తెలిపిన సిబ్బందిని అవుట్ సోర్సింగ్ పద్ధతిపై APCFSS ద్వారా ఒక సంవత్సర కాలమునకు నియమించుటకుగానున్ను, మరియు సదరు సిబ్బందికి చెల్లించవలసిన జీతములను నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి చెల్లించుటకు నగరపాలక సంస్థ తీర్మానము నెం.13, తేది.08-08-2019 నందు ఆమోదించడమైనది.

సదరు సిబ్బందిని APCFSS బదులు VMC నందు Out Sourcing సేవలు అందిస్తున్న M/s. Sierra Software Systems & Solutions వారి ద్వారా నియామకము జరుపుకొని వారిచే తేది.12-08-2019 నుండి సదరు సేవలు కొనసాగింపు చేయించుకొనుట జరుగుచున్నది. సదరు సిబ్బంది సరఫరా సేవలను తేది.12-08-2019 నుండి తేది.11-08-2020 వరకు సంవత్సర కాలమునకు M/s. Sierra Software Systems & Solutions వారి ద్వారా నియమించుకొనుటకు కమీషనరు గారిచే తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయవలసినదిగాను మరియు అందుకు అగు ఖర్చు మొత్తము రూ.18,00,000/-లను జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు స్థాయీ సంఘం వారి ఆమోదం కొరకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc. AC (Projects) No.127433/2019)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు,
,, నోటీసు బోర్డునకు.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు,
కృష్ణా వారికి.

తేది: 30-10-2019

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు - స్థాయీ సంఘ సాధారణ సమావేశములు - తీర్మానములు - పంపుట- గురించి.

***

ది.30-10-2019 బుధవారం సాయంత్రం గం.04-30 ని.లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు : అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
,, : కమీషనర్ గారి టేబుల్‌నకు.

**ది.30-10-2019 బుధవారం సాయంత్రం గం.04-30 ని.లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/49 | ఆమోదించడమైనది. |
| 2/50 | ఆమోదించడమైనది. |
| 3/51 | ఆమోదించడమైనది. |
| 4/52 | ఆమోదించడమైనది. |
| 5/53 | ఆమోదించడమైనది. |
| 6/54 | ఆమోదించడమైనది. |
| 7/55 | ఆమోదించడమైనది. |
| 8/56 | రికార్డు చేయడమైనది. |
| 9/57 | ఆమోదించడమైనది. |
| 10/58 | ఆమోదించడమైనది. |
| 11/59 | ఆమోదించడమైనది. |
| 12/60 | ఆమోదించడమైనది. |
| 13/61 | ఆమోదించడమైనది. |
| 14/62 | ఆమోదించడమైనది. |

సం./- జి.చంద్రయ్య,
సెక్రటరీ,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- ఎ.ఎండి. ఇంతియాజ్,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ,
నగరపాలక సంస్థ, విజయవాడ.